క్లుప్తంగా

లోకాయుక్తకు వీడ్కోలు


సికింద్రాబాద్‌కు పయనమైన లోకాయుక్తా

పెద్దతిప్పసముద్రం : రాష్ట్ర లోకాయుక్తా జస్టీస్ పి.లక్ష్మణరెడ్డికి గురువారం అధికారులు, పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు. మూడు రోజుల విడిది కోసం లోకాయుక్త స్వగ్రామమైన మండలంలోని టి.సదుం పంచాయతీ చెన్నరాయునిపల్లికి విచ్చేశారు. తిరుగు ప్రయాణంలో రెవెన్యూ అధికారులతోపాటు ఎస్‌ఐ రవీంద్రబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ పి.శ్రీనాథ్‌రెడ్డిలు వీడ్కోలు పలికారు. ప్రత్యేక ఎస్కార్ట్ వాహనంలో ఆయన రోడ్డు మార్గంలో ములకలచెరువు రైల్వే స్టేషన్‌కు చేరుకుని సికింద్రాబాద్‌కు పయనమయ్యారు.

వలంటీర్లకు తీపి కబురు

కురబలకోట : తంబళ్లపల్లె నియోజక వర్గంలోని గ్రామ వలంటీర్లకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సొంత నిధులతో దుస్తులను తీసుకు వచ్చారు. వీటిని కురబలకోట మండల పరిషత్ కార్యాలయంలో ఉంచారు. త్వరలో వీటిని ఎమ్మెల్యే ఆదేశాలతో ఆయా మండలాలకు పంపి గ్రామ వలంటీర్లకు పంపిణీ చేయనున్నట్లు మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి గురువారం తెలిపారు.

మానసిక నిపుణుల సలహాలు పాటించాలి

మదనపల్లె సిటీ : మనోవైకల్యం అనేది మానసిక రుగ్మత అని, దీన్ని నిర్మూలించుటకు మానసిక నిపుణుల సలహాలను పాటించాలని వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక అమ్మచెరువుమిట్ట వద్దనున్న వెలుగు కార్యాలయంలో వరల్డ్ స్కిజో‌ఫ్రీనియా (మనోవైకల్యం) డే నిర్వహించారు. టు టౌన్ హెడ్‌కానిస్టేబుల్ రామమూర్తి , పాఠశాల ప్రిన్సిపాల్ లీనాకుమారి, స్వీటీ పాల్గొన్నారు.

పర్యావరణ సముదాయంగా జగనన్న కాలనీలు

బి.కొత్తకోట : జగనన్న కాలనీలను పర్యావరణ సముదాయులుగా తీర్చిదిద్దేందుకు లబ్ధిదారులు సహకరించాలని హౌసింగ్ డీఈఈ శ్రీహరిరావు అన్నారు. గురువారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి చేత లైఫ్ కార్యక్రమం అమలు చేస్తామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు జి.లావణ్య, సరోజ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ అలీఖాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆలేఖ్య, జియా పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం


కార్యకర్తలతో మాట్లాడుతున్న హరీష్‌రెడ్డి

గుర్రంకొండ : కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటామని రాష్ట్ర ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎల్లుట్ల గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి చేసే ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిల సహకారంతో పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు, చేయాల్సిన అభివృద్ధి పనులపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు వెంకట శివారెడ్డి, ఎంపీటీసీలు రాజగోపాల్, సింగంశెట్టి రెడ్డికుమార్, నాయకులు శివారెడ్డిలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకి విక్రయించాలి

పీలేరు : ప్రభుత్వం మద్యం షాపుల్లో ఎమ్మార్పీకి విక్రయించాలని చిత్తూరు మద్యం డిపో ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి అన్నారు. గురువారం పీలేరు పట్టణంలోని పలు ప్రభుత్వ మద్యం షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం ప్రియుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. దుకాణానికి వచ్చిన ఆదాయాన్ని సూపర్‌వైజర్లు మాత్రమే బ్యాంకులో జమ చేయాలని ఆదేశించారు. కల్తీ మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. స్టాకు వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, పాలు పంపిణీ


పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మదనపల్లె : ఉమ్మడి చిత్తూరు జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ హర్షవర్ధన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు నర్రిబాబాయి, సాయిశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ ప్రసాద్‌బాబుల ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. అలాగే అన్నదానం చేశారు. కార్యక్రమంలో పూర్ణ, అశోక్, నారాయణ, జకీర్, కృష్ణమూర్తి, హర్ష యువసేన సభ్యులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే జాండ్ల పంచాయతీ మూరేవాండ్లపల్లె, దళితవాడ, పచ్చారమాకులపల్లె తండా, బసిరెడ్డిగారిపల్లె, గుట్టకిందపల్లె తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి నాలుగేళ్లలో లబ్ధి పొందిన వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం రూ.లక్ష నుంచి రూ. పది లక్షల వరకు ఆర్థికంగా లబ్ధి పొందినట్లు తెలిపారు. మూరేవాండ్లపల్లెలో వెంకటరమణారెడ్డి కుటుంబానికి రూ.14.45 లక్షలు, రైతు ఉత్తమరెడ్డి కుటుంబానికి రూ.14 లక్షలు లబ్ధి చేకూరిందని వివరించారు. జాండ్ల దళితవాడలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలిపి, పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత ఉండి చిన్నచిన్న కారణాలతో ఇంకా ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందకుండా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటివి సరిచేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎ.టి.రత్నశేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణమ్మ, సర్పంచ్‌లు నీలిమ, హబీబ్‌బాషా, నాయకులు కుసుమకుమార్‌రెడ్డి, దినకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నరసింహులు, రమణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి కలెక్షన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

మండలంలోని తలపులలో ఏర్పాటు చేసిన రాజన్న హార్టికల్చర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్, సస్య ఏకో ఫార్మర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మామిడి కలెక్షన్ సెంటర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వంద మంది గ్రూపుగా ఉంటే ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో కలెక్షన్ సెంటర్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటరమణనాయుడు, మల్లికార్జునరెడ్డి, మదనమోహన్‌నాయుడు, రామ్మోహన్, మస్తాన్, చంద్రయ్య, అమరేంద్రనాయుడు, జయబ్బనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞం విజయవంతం కావాలి


మహాభారత యజ్ఞం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి

నిమ్మనపల్లె : మహాభారత యజ్ఞం విజయవంతం కావాలని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన మండల పరిధిలోని బాలినాయునిపల్లెలో జరుగుతున్న మహాభారతయజ్ఞం కార్యక్రమానికి హాజరయ్యారు. వైయస్సార్‌సీపీ నాయకులతో కలిసి చౌడేశ్వరీ దేవి, ధర్మరాజు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాగవతారాణి వరలక్ష్మి ప్రదర్శించి బకాసుర వధ బలిబండి హరికథా కాలక్షేపాన్ని వీక్షించారు. మహాభారత యజ్ఞం నిర్వహణకు తనవంతుగా రూ.15000, గుడికి రూ.1116 నగదు సహాయాన్ని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నవాజ్‌బాషా, నాగరాజ, వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం నరసింహారెడ్డి, యర్రయ్య, రామారావు, ఈశ్వర, కాశీం, మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె సిటీ: స్థానిక నీరుగట్టువారిపల్లెలోని మైదానంలో గురువారం మహా భారతయజ్ఞం ప్రారంభించారు. మొదటి రోజు భాగవతారిణి స్వర్ణలత మహా భారతంలో మొదటి ఘట్టంలోని అంశాలను హరికథ రూపంలో వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేష్, రామచంద్రనాయుడు పాల్గొన్నారు.

మదనపల్లెలో హోమ్ ఎక్స్‌పో-2023

మదనపల్లె : పట్టణంలో మొదటిసారిగా ప్రాపర్టీ, బిల్డింగ్ మెటీరియల్ ప్రదర్శనకు సంబంధించి మదనపల్లె అసోసియేషన్ ఆఫ్ లైసెన్స్‌డ్ ఇంజినీర్స్(మేల్) ఆధ్వర్యంలో హోమ్ ఎక్స్‌పో–2023ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రెసిడెంట్ జాకీర్‌హుస్సేన్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ మాట్లాడుతూ.. పట్టణంలోని తారకరామ థియేటర్ సమీపంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో మే 26, 27, 28 తేదీల్లో మూడురోజుల పాటు అన్ని రకాల ఇంటి నిర్మాణ సామగ్రి, హౌసింగ్ లోన్స్, ఫ్లాట్స్, విల్లాస్, ఇంటీరియర్స్‌కు సంబంధించి హోమ్ ఎక్స్‌పో–2023 ప్రదర్శన ఉంటుందన్నారు. ఇందులో ఇంటి, భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని విభాగాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైసెన్స్‌డ్ ఇంజినీర్స్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్రబాబు, ట్రెజరర్ రెడ్డినాగరాజు, ఈసీ మెంబర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం


వలంటీర్‌లను సన్మానించి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ : ప్రతి కుటుంబానికి సేవ చేయడానికి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వలంటీర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఏడాది వలంటీర్‌లకు సన్మానం అనేది సేవకులను సత్కరించడం అనేది మహాభాగ్యంగా భావించానని తెలిపారు. ముందుగా 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో మొదటి, ద్వితీయస్థానం సాధించిన విద్యార్థులకు ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ వితరణ చేసిన విద్యా సామగ్రి కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు హారిక, సింగల్ విండో అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ పురుషోత్తంనాయుడు, క్రిష్టారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, ప్రత్యేక ఆహ్వానితులు జివికిషోర్, సరళ, సర్పంచ్‌లు రామచంద్ర, శాంతమ్మ, నాయకులు షావత్‌అల్లీఖాన్, హరినాథరెడ్డి, మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కెఎస్ మస్తాన్, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండరాముడి కల్యాణం

రామసముద్రం : మండలంలోని ఆర్.నడింపల్లె పంచాయతీ రాగిమానుగడ్డ గ్రామంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి 11వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు కులశేఖర్‌భట్టర్ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కేవీపల్లె : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఈశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో లతీఫ్‌ఖాన్ తెలిపారు. మండలంలో జరిగిన ప్రగతిని శాఖల వారీగా చదివి వినిపించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

కలికిరి: మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ గంగయ్య తెలిపారు. సమావేశానికి మండల ప్రత్యేక ఆహ్వానితులు, మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరవ్వాలని ఆయన కోరారు.

తోటల పెంపకంతో రైతులకు మేలు

పెద్దమండ్యం : ఉపాధి హామీ పథకం ద్వారా పూలు, పండ్ల తోటల పెంపకంతో రైతులకు మేలు జరుగుతుందని ఎంపీడీవో శ్రీధర్‌రావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ, హార్టికల్చర్, వెలుగు సిబ్బందితో పూలు, పండ్ల తోటల పెంపకంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఐదు ఎకరాల లోపు పొలం ఉన్న రైతులు పూలు, పండ్ల తోటల పెంపకం చేపట్టేందుకు అర్హులని తెలిపారు. 17 రకాల పూలు, పండ్లతోటలను పెంచుకొనేందుకు రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు. వీరికి ఉపాధి హామీ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో మురళి, వెలుగు సీసీలు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు : స్థానిక ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, వెల్డర్ విభాగాల్లో ప్రవేశానికి జూన్ 6వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సహకరించాలి


పోలీస్, ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సభ్యులతో చర్చిస్తున్న ఆర్డీఓ ఎం.ఎస్.మురళి

మదనపల్లె : పట్టణంలో రోజురోజుకీ పెరిగిపోతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు తీసుకునే నిర్ణయాలకు ప్రజలు సహకరించాలని ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ కోరారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గిరీషా.పీఎస్., ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ మెంబర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఎస్పీ కేశప్ప, ఏపీ ఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం, ఏపీఎస్పీడీసీఎల్, ఫారెస్ట్, పోలీస్, నేషనల్ హైవేస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ట్రాఫిక్ సమస్యకు ఏర్పడుతున్న కారణాలపై చర్చించారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసి, సరిపడా సిబ్బందిని కేటాయించాల్సిందిగా డీఎస్పీ కేశప్ప, ఆర్డీఓ మురళీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని అసోసియేషన్ సభ్యులతో పదిరోజుల్లో మరో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని, వారందరితో కలిపి ఓ కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వారి సలహాలు, సూచనలతో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపి అమలు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాన్ని సుందరంగా, ఆహ్లాదంగా ఉంచడంలో ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంవీఐ దినేష్‌చంద్ర, తహసీల్దార్ బావాజాన్, ఆర్‌అండ్‌బీ ఈఈ అరవిందాదేవి, డీఏఓ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టె ఎరువు, విత్తనాల పంపిణీకి సిద్ధం

మదనపల్లె : మండలంలోని 18 ఆర్బీకేల పరిధిలో 2023 ఖరీఫ్ పంట కాలానికి గానూ పచ్చిరొట్టె ఎరువు విత్తనాలు, వేరుశెనగ విత్తనకాయలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు ఏవో నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండలానికి 1628 క్వింటాళ్ల వేరుశనగ విత్తనకాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికి 1300 క్వింటాళ్లు ఆయా ఆర్బీకేల్లో సిద్ధంగా ఉన్నాయన్నారు. కావాల్సిన రైతులు సంబంధిత ఆర్బీకేల్లో తమ ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

నేటి నుంచి రిజిస్ట్రేషన్లు

రామసముద్రం : ప్రభుత్వం రాయితీపై ఇచ్చే వేరుశనగ విత్తనాల కోసం శుక్రవారం నుంచి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయ అధికారి మోహన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రామసముద్రం మండలంలో 1958 క్వింటాళ్ల విత్తనకాయల అవసరం ఉందన్నారు. అయితే ఇప్పటి వరకు 535 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు.

పెద్దమండ్యం : రైతులకు రాయితీపై జొన్న , మొక్కజొన్న విత్తనాలను అందిస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్‌లు విక్రమ్‌రెడ్డి, ఉస్మాన్ గురువారం తెలిపారు. పెద్దమండ్యం, కలిచెర్ల, వెలిగల్లు పశువైద్య కేంద్రాలలో విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు వారు పేర్కొన్నారు. 50 శాతం రాయితీపై జొన్న, మొక్కజొన్న విత్తనాలను పాడి రైతులకు ఇస్తున్నట్లు చెప్పారు.

సారా స్వాధీనం.. ఒకరి అరెస్ట్

కేవీపల్లె : ఐదు లీటర్ల నాటు సారాతోపాటు ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పీలేరు సెబ్ సీఐ గురుప్రసాద్ తెలిపారు. వివరాలిలా వున్నాయి. మండలంలోని జిల్లేళ్లమంద కొత్తబిడికి ప్రాంతంలో గురువారం దాడులు నిర్వహించారు. కొత్తబిడికికి చెందిన లక్ష్మణ నాయక్ సారా కలిగి ఉండగా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది యోగానంద్, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

సమష్టి బాధ్యతతో జగనన్న కాలనీల నిర్మాణం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవి

కలకడ : జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేయడానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేద్దామని ఎంపీపీ శ్రీదేవి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమె ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 30 లక్షల మందికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు హారిక, సింగల్ విండో అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్‌నాయుడు, ఎంపీటీసీ సభ్యులు క్రిష్టారెడ్డి, పురుషోత్తంనాయుడు, ముభారక్, కుమారి, గీత, సర్పంచ్‌లు రామచంద్ర, వెంకట్రమణ, కోఆప్షన్ సభ్యులు ఇనాయతుల్లా, మండలప్రత్యేక ఆహ్వానితురాలు సరళ, షావత్‌అల్లీఖాన్, మోహన్‌రాజ, హరినాథరెడ్డి, ఎంపీడీఓ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులు సద్వినియోగం


సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్న అధికారులు

బి.కొత్తకోట: 2022–23 ఆర్థిక సంవత్సరంలో బి.కొత్తకోట మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో ఒక్క రూపాయి దుర్వినియోగం కాలేదని సామాజిక తనిఖీ బృందాలు తేల్చేశాయి. మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,31,02,917 ఖర్చు చేశారు. వివిధ పథకాలకు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు, చెరువుల్లో పూడికతీత, ఇతర పనులు చేశారు. ఈ పనులపై సామాజిక బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో డ్వామా పీడీ మద్దిలేటి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. రూ.2,31,014 విలువైన మొక్కలు కనిపించడం లేదని చెప్పగా.. సంబంధిత 17 మంది రైతులకు నోటీసులు జారీ చేసి మళ్లీ మొక్కలు నాటించాలని పీడీ ఆదేశించారు. పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ టెక్నికల్ అసిస్టెంట్‌ను షోకాజ్ నోటీసుకు ఆదేశించి గట్టు, బడికాయలపల్లె ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. సభలో జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, ఎంపీడీఓ శంకరయ్య, ఏపీఓ మంజుల, సర్పంచులు భీమిగాని నాగిరెడ్డి, మారెడ్డి రవికుమార్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు అరుణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

పీలేరు రూరల్ : స్థానిక ప్రభుత్వాస్పత్రిలో టీబీ వ్యాధిగ్రస్తులకు మూడో విడత పౌష్టికాహారం పంపిణీ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందించారు. పౌష్టికాహారం అందించిన దాతలు డాక్టర్ కరీముల్లా, డాక్టర్ అరుణ, లావణ్యలను ఆయన అభినందించారు. వీరిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, సూపర్‌వైజర్లు మోహన్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పీకేఎం-ఉడా ఆధ్వర్యంలో ఎంఐజీ లేఅవుట్లు


చైర్మన్, వైస్‌చైర్మన్‌లను సన్మానిస్తున్న సభ్యులు

మదనపల్లె : పలమనేరు, కుప్పం, మదనపల్లె అర్బన్ డెవలప్‌మెంట్(పీకేఎం–ఉడా) ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలతో ఎంఐజీ లేఅవుట్లు ఏర్పాటు చేసి మధ్య తరగతి కుటుంబీకులకు అందుబాటులోకి తెస్తామని చైర్మన్ ఎస్.వెంకటరెడ్డియాదవ్ తెలిపారు. గురువారం స్థానిక పీకేఎం–ఉడా కార్యాలయంలో చైర్మన్ వెంకటరెడ్డియాదవ్ అధ్యక్షతన మొదటి అథారిటీ మీటింగ్ జరిగింది. సమావేశంలో మొత్తం 26 అంశాలపై చర్చించి వాటికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పీకేఎం–ఉడా పరిధిలో 18 మండలాలు, 454 రెవెన్యూ గ్రామాల మొత్తం విస్తీర్ణం 3,875 చదరపు కి.మీ.లలో ఉందన్నారు. పీకేఎం–ఉడా నిధులతో పుంగనూరు, మదనపల్లెలో రూ.20లక్షలతో సుందరీకరణ పనులు చేశామన్నారు. అలాగే పుంగనూరు చెరువు సుందరీకరణ, వి.కోట, పలమనేరులో ప్రధాన కూడళ్ల అభివృద్ధి, హార్సిలీహిల్స్‌లోని గవర్నర్ ఎస్టేట్ ఎదురుగా సుందరీకరణ, అభివృద్ధి పనులు చేసేందుకు రూ.70 లక్షల అంచనాలకు ఆమోదం తెలిపామన్నారు. ముదివేడు గ్రామం సర్వే నంబర్ 1638, 1641లో మధ్యతరగతి వారి కోసం ప్లాట్ల కేటాయింపులో భాగంగా లేఔటు ఏర్పాటు చేసి డీటీఅండ్‌సీపీ ఆమోదం పొందామన్నారు. లేఔటు అభివృద్ధికి రూ.13 కోట్ల అంచనాలతో ఈఎన్‌సీ శాఖకు ప్రతిపాదనలు పంపామన్నారు. పీకేఎం–ఉడా తొలి సమావేశం సందర్భంగా చైర్మన్ వెంకటరెడ్డియాదవ్, వైస్ చైర్మన్ ఆర్డీఓ ఎం.ఎస్.మురళీని సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెంబర్లు అనంతపురం ఆర్డీడీ టౌన్‌ప్లానింగ్ అధికారి జయరాం, అన్నమయ్యజిల్లా డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ శాంతికుమారి, ఆర్‌అండ్‌బీ ఈఈ అరవిందాదేవి, ఏడీ వనిధర్, ప్లానింగ్ అధికారి కే.ఆర్.మధు, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ కుముదిని, డీఈఈ మహేష్, ఏఈ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


ఫుట్‌బాల్ టోర్నమెంటును ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ జింకా చలపతి

మదనపల్లె సిటీ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి అన్నారు. గురువారం స్థానిక మిషన్ కాంపౌండ్‌లో రెడ్‌రోజ్ సమ్మర్ ఫుట్‌బాల్ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె క్రీడలకు పుట్టినిల్లన్నారు. ఎంతో మంది ఫుట్‌బాల్, హాకీలలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారన్నారు. ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో పిల్లలను క్రీడా శిబిరాల్లో చేర్పించాలన్నారు. వేసవిలో జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలు నడుస్తున్నాయన్నారు. మొదటి రోజు జేసీఎం మెమోరియల్‌క్లబ్, తిరుపతి ఎఫ్‌సి, బిసెంట్ స్నూకర్, పుత్తూరు ఎఫ్‌సి, పలమనేరు, ఆరోగ్యవరం స్నూకర్ జట్లు ఆడారు. ఫైనల్స్ 27న జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, కో ఆప్షన్ సభ్యులు అబ్రహాం, వైఎస్సార్‌సీపీ నాయకులు రఫీ, మధుబాబు, సూరి, జేసీఎం చర్చి ఫాదర్ సునీల్‌వరకుమార్, కార్యదర్శి భక్తవత్సలం, టోర్నమెంటు నిర్వాహకులు కమలేష్, లల్లు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.